

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 31 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 6

## పాలేరు జలాశయానికి సాగర్ నుండి నీటి విడుదల

- పాలేరు రిజర్వాయర్ కు చేరిన సాగర్ జలాలు
- తాగునీటి కోసమే పాలేరు జలాలు
- కాలువల గేట్లను పరిశీలించిన ఎస్సీ మంగళంపూడి వెంకటేశ్వర్లు
- ఇరిగేషన్ శాఖ ఎస్సీ మంగళంపూడి వెంకటేశ్వర్లు వెల్లడి



**పాలేరు ఆర్.సీ ఆగస్టు30 ప్రజా జ్యోతి** తాగునీటి కోసం నాగార్జున సాగర్ నుండి పాలేరు జలాశయానికి నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ శాఖ ఎస్సీ మంగళపూడి వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాలేరు రిజర్వాయర్ లో 15.90 నీటిమట్టం ఉందని జిల్లాకు తాగునీటి కోసం మరియు మిషన్ భగీరథకోసం పాలేరు జలాశయాన్ని

మిగతా 2 లో...

- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా
- విద్యా, వైద్యం, రహదారి, నీటిపారుదల రంగాల అభివృద్ధికి భారీగా నిధులు
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషి
- చింతకాని, బోనకల్ మండలాల్లో రూ.131.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సీఎం



# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం

**బోనకల్, ఆగస్టు 30(ప్రజా జ్యోతి):** దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలంలోని కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ.1.75 కోట్లతో

మిగతా 2 లో...

# పొలం గట్టున ఆత్మీయ పలకరింపు..



- శ్రమజీవుల చెంతకు చేరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మధిర ప్రజా జ్యోతి** మండుటెండను సైతం లెక్కచేయకుండా రోజంతా పొలంలో చెమటోడ్చి పనిచేసిన ఆ శ్రమజీవులకు.. ఆదివారం ఓ మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట శివారుల్లో కనిపించిన ఓ అరుదైన దృశ్యం అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.. హంగూ ఆర్భాటాలకు దూరంగా, నేరుగా పంట పొలాల్లో కూలీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధమవుతూ క్యారేజీలు విప్పుకుంటున్న ఆడబిడ్డల మధ్యకు ఆయన ఓ సొంత అన్నలా అడుగులు వేశారు. హోదాను పక్కన పెట్టి.. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.

"ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మీ ఇళ్లకు అందుతున్నాయా తల్లులారా?" అంటూ ఆప్యాయంగా పలకరించారు. అధికారపు హంగులు, ఆర్భాటాలు లేకుండా.. వారితో ఆత్మీయత మాట్లాడారు.

భట్టి విక్రమార్కను తమ మధ్య చూసిన ఆ మహిళల ముఖాల్లో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం

మిగతా 2 లో...

## ప్రజాసేవలో నిజాయితీ,క్రమశిక్షణ, అంకితభావమే ఉద్యోగికి నిజమైన సంపద

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- నిబద్ధతతో ప్రజలకు అందించిన సేవలే శాశ్వత గుర్తింపుగా నిలుస్తాయి
- 31 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో కారుమంచి శ్రీనివాసరావు అంకితభావ సేవలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రజలకు నాణ్యమైన,పారదర్శకమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని

## ఉత్తమ విద్యావేత్తగా మహమ్మద్ ఎర్షాద్ అహ్మద్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు

**పాలేరు ఆర్.సీ ఆగస్టు30 ప్రజా జ్యోతి** విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నకూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ , రెయిన్ బో స్కూల్, జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహమ్మద్ ఎర్షాద్ కు బెస్ట్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు లభించింది. పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం విద్య అందించాలని వారిని ఉన్నతులుగా తీర్చి దిద్దాలనే ఏకైక లక్ష్యంతో స్థాపించిన గ్లోబల్ రెయిన్ బో స్కూల్ ను 2016 లో ఎండీ ఎర్షాద్ అహ్మద్ యాజమాన్య బాధ్యతలు స్వీకరించి విజయవంతం నడిపిస్తున్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని




ఒక బలమైన సంకల్పంతో ప్రారంభించిన స్కూల్ నేడు వందలాది మంది విద్యార్థులు అనేక రంగాల్లో రాణిస్తూ పాఠశాల కీర్తి ప్రతిష్టలను ఇమడింప చేస్తున్నారు. సాధారణ విద్యార్థులను అసాధారణ స్థాయికి చేర్చుతున్నారు. మహ్మద్ ఎర్షాద్ అహ్మద్

మిగతా 2 లో...

## ఉత్తమ విద్యావేత్తగా మహమ్మద్ ఎర్షాద్ అహ్మద్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు

(మొదటి పేజీ తరువాయి...)

విద్యారంగంలో విశేష సేవలందించి, వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను నిర్వహకులు ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేశారు.శనివారం హైదరాబాద్ లోని దిపార్క్ హోటల్ లో నిర్వహించిన 2026 World Education Conclave కార్యక్రమంలో ఆయన ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డు ఐఫ్ఎస్ ఎంజే అక్బర్, సీబీఎస్ఈ తెలంగాణ రిజినల్ ఆఫీసర్ సునీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై అవార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎర్షాద్ అహ్మద్ కి పలువురు విద్యావేత్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా విద్యారంగానికి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అభినందనలు తెలిపినవారిలో జేవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి గ్లోబల్ రెయిన్బో స్కూల్ ఇన్చార్జ్ జాహ్నవి, పాపారావు గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్,పాఠశాల బోధన,బోధనేతర సిబ్బంది ఉన్నారు.

## పాలేరు జలాశయానికి సాగర్ నుండి నీటి విడుదల



(మొదటి పేజీ తరువాయి...)

పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగు లకు నింపేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీంతో సాగర్ నుండి 5000 క్యూసెక్కుల నీరు విడుదల చేయగా దేవులపల్లి నుండి ప్రస్తుతం 2200 క్యూసెక్యుల నీరు పాలేరు జలాసానికి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ నీటిని తాగునీటి కోసం పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. కాలువల గేట్ల లీకేజీలు గాని ఇతర లీకేజీలుగా లేకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. వర్షభావ పరిస్థితుల వల్ల కేవలం తాగునీటి కోసమే నీటిని నింపుతున్నట్లు ఆయన తెలిపారు.

## పొలం గట్టున ఆత్మీయ పలకరింపు..

(మొదటి పేజీ తరువాయి...)

తమ జీవితాల్లో వచ్చిన మార్పులను చెబుతూ వారు భావోద్వేగానికి లోనయ్యారు. "ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంతోనే ఇంట్లో సంతోషంగా అన్నం వండుకుని తింటున్నాం.. మా పిల్లపాపలు కడుపునిండా అదే అన్నం తింటున్నారు" అని చెప్పినప్పుడు వారి మాటల్లో కనిపించిన తృప్తి..సంక్షేమ పథకాల అసలైన అర్థాన్ని కళ్లముందు నిలిపింది.కరెంటు బిల్లుల గురించి అడిగినప్పుడు.. "మాకు రూపాయి బిల్లు కూడా రావడం లేదు సార్.. ప్రభుత్వమే ఉచితంగా ఇస్తోంది" అని వారు చెప్పిన మాటల్లో..ఎన్నాళ్లుగానో మోస్తున్న ఆర్థిక భారాన్ని దించుకున్న నిశ్చింత స్పష్టంగా కనిపించింది. ఇటీవల హైదరాబాద్ కు కూలీ పనుల కోసం వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకున్న ఆ మహిళలు.. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతగానో ఉపయోగపడిందని ఆనందంగా చెప్పారు. ప్రయాణ ఛార్జీల కోసం ఖర్చయ్యే డబ్బు మిగలడం.. తమ కుటుంబ అవసరాలకు ఎంతో ఆసరాగా మారిందని కృతజ్ఞతతో తెలిపారు. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం అందిస్తున్న పథకాలు మా జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతున్నాయని శ్రమజీవులు ఆనందంగా చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, మీరు ఉచితంగా పొందుతున్న ప్రతి పథకానికి మీ తరపున ఆర్థిక శాఖ ఆయా శాఖలకు క్రమం తప్పకుండా నిధులు చెల్లిస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించడం.. ఆ అవసరాలను తీర్చడం.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఈ ప్రజా ప్రభుత్వం అసలైన బాధ్యతని డిప్యూటీ సీఎం అన్నారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి...)

లచ్చగూడెం –నేరడ పీఆర్ రహదారి వరకు చింతకాని– వందనం ఆర్అండ్‌బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.7 కోట్లతో లచ్చగూడెం–అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.63 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి, రూ.1 కోటితో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రాయన్నపేట ఎస్సీ కాలనీలో రూ.19 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. నారాయణపురంలో రూ.80.84 లక్షలతో నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను, మోటమర్రిలో రూ.24.50 లక్షలతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అదేవిధంగా కలకోట – రాపల్లి–గన్నవరం– ముసలిమడుగు–లక్ష్మీపురం రహదారిని రూ.57 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 20/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు, బ్రాహ్మణపల్లి–గన్నవరం మీదుగా రాపల్లి వరకు ఉన్న పీడబ్ల్యూడీ రహదారిని రూ.26 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 8/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు శంకుస్థాపనలు చేశారు. రాపల్లిలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... నేటి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేకకార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇప్పటి వరకు 7 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా క్రింద రికార్డు సమయంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని కేవలం 9 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది పేద విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు.

**మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు.. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ భీమా...**

మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలను వడ్డీ లేకుండా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం క్రింద రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వ్యతిరేకంగా కొంతమంది రాజకీయ వ్యక్తులు కృషి చేస్తున్నారని, వారి వలలో ప్రజలు పడవద్దని డిప్యూటీ సీఎం సూచించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని, అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేందుకు బాటలు వేస్తున్నామని అన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన జపాన్, కొరియా వంటి దేశాలతో తెలంగాణ పోటీ పడే విధంగా రాష్ట్రాన్ని నిలిపేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, విద్యుత్ శాఖ సీఈ అశోక్, ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్, హౌజింగ్ పీడీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో నిజాయితీ,క్రమశిక్షణ, అంకితభావమే ఉద్యోగికి నిజమైన సంపద

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ పేర్కొన్నారు.రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో 31 సంవత్సరాల పాటు సేవలందించి, తహసీల్దార్ క్యాడర్ లో ప్రస్తుతం కలెక్టరేట్ పరిపాలన అధికారిగా ఉద్యోగ విరమణ చేస్తున్న కారుమంచి శ్రీనివాసరావు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా అభినందన, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించి, ఆయన సుదీర్ఘ ఉద్యోగ సేవలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం కేవలం జీవనోపాధి కోసం చేసే ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి లభించే ఒక గొప్ప అవకాశమని అన్నారు. కారుమంచి శ్రీనివాసరావు 31 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. ముఖ్యంగా కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన వైఖరితో పాటు సహచర ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించడం ఆయన ప్రత్యేకత అని అన్నారు.ఒక అధికారి లేదా ఉద్యోగి బాధ్యతలు నిర్వహించేటప్పుడు అందరినీ కలుపుకొని వెళ్లే మనస్తత్వం ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎదుటివారి సమస్యను అర్థం చేసుకుని, వారి అవసరాన్ని ముందుగానే గుర్తించి సమన్వయంతో పరిష్కారం చూపే సామర్థ్యం శ్రీనివాసరావులో ఉందని అన్నారు. అవసరమైన సందర్భాల్లో కఠినంగా వ్యవహరిస్తూనే, మరోవైపు సహచరులు,సిబ్బందితో సున్నితంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించడం ఆయనలోని ప్రత్యేక లక్షణమని కలెక్టర్ కొనియాడారు.పనితీరులో అవసరమైన చోట కఠినంగా, వ్యక్తిత్వంలో మాత్రం ఎంతో సున్నితంగా, అందరికీ సహాయం చేయాలనే తపన ఉండటం శ్రీనివాసరావు ప్రత్యేకత అని, గత కొద్ది నెలలుగా ఆయనతో కలిసి పనిచేసిన సమయంలో ఈ లక్షణాలను నేను గమనించాను అని కలెక్టర్ తెలిపారు.శ్రీనివాసరావు పట్ల సహచర అధికారులు, ఉద్యోగుల్లో ఉన్న గౌరవం ఆయన ఉద్యోగ జీవితంలో సంపాదించుకున్న మంచి పేరు, విశ్వసనీయతకు నిదర్శనమని కలెక్టర్ అన్నారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా ఇతర జిల్లాల నుంచి కూడా అధికారులు,ఉద్యోగులు వచ్చి అభినందనలు తెలియజేయడం ఆయన పట్ల ఉన్న ఆత్మీయతకు, గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఒక ఉద్యోగి తన ఉద్యోగ జీవితంలో సంపాదించుకోవాల్సిన అసలైన ఆస్తి మంచి పేరు, నమ్మకం, గౌరవమేనని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలో శ్రీనివాసరావు చూపిన నిబద్ధత, అంకితభావం, సమన్వయంతో పనిచేసే విధానం యువ ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.ఉద్యోగ జీవితంలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమని కలెక్టర్ గుర్తు చేశారు. విధి నిర్వహణలో సమయం, శ్రమ, బాధ్యతలను వెచ్చించే ఉద్యోగులకు కుటుంబ సభ్యులు అర్థం చేసుకుని అందించే సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు.




శ్రీనివాసరావు సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో ఆయనకు కుటుంబ సభ్యులు అందించిన సహకారం అభినందనీయమని అన్నారు.పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి మాత్రమే ముగింపు అని, జీవితానికి కాదని కలెక్టర్ అన్నారు. ఇంతకాలం ఉద్యోగ బాధ్యతలకు సమయం కేటాయించిన ఆయన ఇకపై తన కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జీవితంలోని రెండో ఇన్నింగ్స్‌ను కూడా అదే ఉత్సాహంతో ప్రారంభించి, తన సుదీర్ఘ ఉద్యోగ అనుభవాన్ని సమాజానికి, యువతకు పంచాలని సూచించారు.అంతకుముందు పలువురు అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ కారుమంచి శ్రీనివాసరావుతో తమకు ఉన్న అనుబంధాన్ని, ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కార్యాలయ నిర్వహణలో ఆయన చూపిన చొరవ, సమస్యలను పరిష్కరించడంలో సమన్వయంతో వ్యవహరించే తీరు, సహచర ఉద్యోగులకు అందించిన సహకారం, ప్రజల పట్ల ఆయనకున్న బాధ్యతాయుత వైఖరిని కొనియాడారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్లు కలిసి కారుమంచి శ్రీనివాసరావు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్ జీవితం ఆరోగ్యంగా,సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కారుమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ★, తన ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సేవలో పనిచేసే అవకాశం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, తన ఉద్యోగ ప్రస్థానంలో ఎదురైన అనుభవాలు, సహచరుల సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో రామమూర్తి, డీఎస్డీఓ సునీల్‌రెడ్డి, డీఆర్‌డీఓ శ్రీరాం,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహీద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. పురందర్, ఉప కార్మిక శాఖ కమిషనర్ కె. విజయభాస్కర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు,ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులు,శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసితులకు పరిహారం అందించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- భూ నిర్వాసితుల సంఘం నేత దుగ్గి కృష్ణ
- కామేపల్లి మండల కేంద్రంలో భూ నిర్వాసితుల సదస్సు ప్రదర్శన



**కామేపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 30** కామేపల్లి మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు ఎకరాకు 25 లక్షల రూపాయలు పరిహారం అందించాలని భూమి కోల్పోయిన ప్రతి రైతుకు రికార్డులతో సంబంధం లేకుండా పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు భూనిర్వాసితుల సంఘం నేత దుగ్గి కృష్ణ అన్నారు ఆదివారం కామేపల్లి మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితుల సదస్సు అనంతరం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా బొంతు రాంబాబు కృష్ణ మాట్లాడుతూ 2017లో పోసేకరణ కోసం నోటికి కేసు ఇచ్చి భూ సర్వే చేసి 2020 లోనూ అవార్డు ప్రకటించి డబ్బులు మాత్రం రైతుల బ్యాంక్ ఎకౌంట్లకు 2026లో జమ చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఈ కాలంలో రెండు సార్లు భూమి ధరలు సవరించి పెంపుదల చేసిందని ప్రభుత్వం పెంచిన ధరలు బహిరంగ మార్కెటు విలువ పరిగణలోకి తీసుకొని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని ఎకరాకు 25 లక్షల తక్కువ కాకుండా పరిహారం అందించడంతో పాటు సాగు భూములకు ధరలు కల్పించడం సాగునీటి వనరులకు సమకూర్చడం చేయాలని డిమాండ్ 2020 అవార్డు ప్రకారం ఎగరాకు పది లక్షల 50వేల రూపాయలు రైతుల బ్యాంక్ ఎకౌంట్లకు ప్రభుత్వం పరిహారం చేస్తుందని అవార్డు రద్దుచేసి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం పెరిగే అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు గత ఆరు సంవత్సరాల నుంచి సాగు భూములు రైతుల యజమాన్య హక్కులు కోల్పోవడంతో రైతుబంధు రైతు భరోసా పంట రుణమాఫీ లాంటి పథకాలు కూడా వర్తించద రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం విడుదల చేసిన రైతుబంధు రైతు భరోసా రుణ మాఫీ డబ్బులు కూడా భూనిర్వాసితులకు అందించాలని డిమాండ్ చేశారు వాళ్ళు రైతులు మాట్లాడుతూ తమ సాగు భూముల్లో ఉన్న సర్వే సరిహద్దు రాళ్లకు ప్రస్తుతం కాలువ డిజైన్ చేసి దానికి వ్యత్యాసం ఉందని అవార్డు ప్రకటించిన భూమి కంటే ఎక్కువ భూమి కాలువలను త్రవ్వకం కింద పోయే అవకాశం ఉందన్నారు అనేక గ్రామాల్లో గిరిజన బీదల సాగు చేసుకున్న తోడు భూములకు ఇంకా పరిహారం అందించలేదని సదస్సులో మాట్లాడారు సాగు భూముల్లో బావి బోర్లు మోటర్లు పైపులైన్లకు తోటలకు సరైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టేకుల తండా సర్పంచ్ రెడ్డి షరీఫ్ సామరాంరెడ్డి బాదావత్ శ్రీనివాస్ రమేష్ హరిజ సింగం వెంకన్న కళావతి జట్ల వీరయ్య తోపాటు వందలాది మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కొత్తూరు లో 11 కె.వి విద్యుత్ లైన్ సమస్యకు పరిష్కారం



**సత్తుపల్లి ఆగస్టు30(ప్రజా జ్యోతి)** ఎన్నో సంవత్సరాలుగా 11 కెవి విద్యుత్ వైర్లు,ఇంటి మీద నుంచి ఉండటంతో సమస్యను కొత్తూరు గ్రామస్తులు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి దృష్టికి తీసుకెళ్లి నారు. ఈ సమస్యకు ఆమె ఆదివారం నూతన స్తంభాలు నిర్మించి, ఇంటి మీద విద్యుత్ వైర్లు లేకుండా,సమస్యలను పరిష్కరించి కొత్తూరు కాలనీవాసులకు అండగా నిలబడ్డారు. ఈ విధంగా చేయడం పట్ల గ్రామ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు ఆమెకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# నూతన వధూవరులకు మట్టా ఆశీర్వాదం



**సత్తుపల్లి ఆగస్టు30(ప్రజా జ్యోతి )**మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ కు చెందిన దేవళ్ళ కృష్ణ,సుజాత వారి కుమార్తె దివ్య,రవితేజ ల వివాహ వేడుకలు,పట్టణ శివారులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, అభినందించారు. ఆశీర్వదించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,గాదె చెన్నారావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# పాడి రైతులకు విజయ డైరీ బోనస్ పంపిణీ

- తొలి విడతగా రూ.77 వేల నగదు అందజేత
- పశు వైద్యం దాణా బీమా వంటి సంక్షేమ పథకాలు రైతులకు అండగా నిలుస్తున్నాయి



**కల్లూరు, ఆగస్టు 30 : ప్రజా జ్యోతి** పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా విజయ డైరీ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పెద్ద కోరుకొండి పాల సహకార సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి గ్రామంలో కృష్ణ మిల్క్ యూనియన్ (విజయ డైరీ )ఆధ్వర్యంలో పాల సహకార సంఘం సభ్యులైన పాడి రైతులకు ఆదివారం తొలి విడతగా రూ. 77,000 బోనస్ నగదును అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పాలా ఉత్పత్తి పై ఆధారపడి జీవిస్తున్న పాడి రైతులకు విజయా డైరీ ప్రతి సంవత్సరం వివిధ రకాల సంక్షేమ పథకాలను అందిస్తూ అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యంగా పశు వైద్య శిబిరాల నిర్వహణ పశువులకు అవసరం అయిన దాణా ను సబ్సిడీపై అందించడం పాడి పశువులకు బీమా సదుపాయం కల్పించడం వంటి కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని తెలిపారు. పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు పశువుల ఆరోగ్యం పాల ఉత్పత్తి పెంపుదల పశుపోషణలో రైతులకు అవసరమైన సహకారాన్ని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈ తరహా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న విజయ డైరీ యాజమాన్యాన్ని పాడి రైతుల అభినందించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ బాబు పాడి రైతులకు పశుపోషణ పశువుల ఆరోగ్య పరిరక్షణ దాణా వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వేతన కార్యదర్శి కేశ వెంకటేశ్వరరావు, రైతులు తాళ్లూరు వెంకటేశ్వరరావు, వేల్పుల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# బూడిదంపాడులో ముత్యాలమ్మకు భక్తితో బోనాలు సమర్పించిన గ్రామస్తులు



**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలం పరిధిలోని బూడిదంపాడు గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామస్థుల, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చీర, గాజులు సమర్పించారు. గ్రామదేవతలకు బోనాలు ఘనంగా నిర్వహించురు. బోనాల పండుగలో అమ్మవారి ఆరాధన, ఊరేగింపులలో కొన్ని ప్రత్యేక అంశాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసంలో నిర్వహించి బోనాలు, ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ఆ తల్లిని గ్రామ పెద్దలువేడుకున్నట్లు తెలిపారు.

# బాసిత్ నగర్ గ్రామంలో అద్వానంగా మారిన రోడ్డును వెంటనే నిర్మించాలి

- గ్రామంలో వెళ్లే ప్రధాన రహదారి అద్వానంగా ఉన్నదని ప్రజల ఆందోళన



**కామేపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 30** మండలంలోని బాసిత్ నగర్ గ్రామపం చాయ తీ ప్రధాన రహదారి పొలం మాదిరిలా అద్వానంగా తయారైందని వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు ప్రధాన రహదారి కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నడవటానికి కూడా బురద మయంగా ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల కురుస్తున్న వర్షాల తో రహదారి మొత్తం బురదమయంగా మారడంతో గ్రామ ప్రజలు వాహనదా రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు గ్రామపంచా యతీ కార్యదర్శి పాలకమండలి స్పందించి తక్షణమే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు రోడ్డు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే గ్రామ ప్రజలను సమీకరించి దీక్షలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బాధావత్ శ్రీను హెచ్చరించారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు.

# షార్ట్ ఫిలిం దర్శకుడు శివరామకృష్ణ కు ఘన సన్మానం




**సత్తుపల్లి ఆగస్టు30(ప్రజా జ్యోతి )**షార్ట్ ఫిలిం దర్శకుడు,నటుడు మండల పరిధిలోని తుంబూరు గ్రామానికి చెందిన శివరామకృష్ణకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో షార్ట్ ఫిలిం విభాగంలో బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్ అవార్డు రావడం పట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థికి బెస్ట్ డైరెక్టర్ గా,ఉత్తమ నటుడిగా అవార్డు రావడం సత్తుపల్లికే ఘనత దక్కిందని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలకు వెళ్లి,ఎన్నో విజయాలు సాధించి,సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలను పెంపొం దించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్-పీజీ 2026 పరీక్ష

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో నీట్ -పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నీట్ పరీక్షా నిర్వహణకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్ష ప్రక్రియ పూర్తి పారదర్శకతతో జరిగినట్లు తెలిపారు. జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలకు 668 విద్యార్థులను కేటాయించగా, 642 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 26 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, అధికారులు వున్నారు.

## శివాలయ అభివృద్ధికి బెల్ కంపెనీ డీజీఎం శ్రీకారం



**కారేపల్లి, ఆగస్టు 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల పురాతన శివాలయం ముందు భాగం మండపం శిథిలావస్థకు వచ్చింది, కూలుటకు సిద్ధంగా ఉన్నది. భక్తులు శివాలయం కు రావాలంటే భయంతో రాలేకపోతున్నారు. ఈ శివాలయ పరిస్థితి తెలుసుకున్న కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరం శ్రీనివాసరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంకిటియా తండా గ్రామపంచాయతీ బల్లు నగర్ తండా నివాసి ప్రముఖ బెల్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) గుగులోత్ రవి నీ సంప్రదించగా గ్రామస్తుల, ప్రెస్ క్లబ్ కోరిక మేరకు గుగులోతు రవి శివాలయము ముందు మండపం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఆదివారం ఆలయాన్ని సందర్శించిన రవి 12 పిల్లర్లను నిర్మించి మండప నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, ఆలయ చైర్మన్ ఎర్ర నరసింహారావు, కమిటీ సభ్యుడు సూర్యదేవర వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదారం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కారేపల్లి, ఆగస్టు 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో మిషన్ వాక్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా మిషన్ మాకు స్కిల్ డెవలప్మెంట్ అధినేత వ్యాయామ వైద్యుడు బాధావత్ రవి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి కొన సాగింది. శిబిరంలో కంటి వైద్య నిపుణులు బాదావత్ రఘునందన్ అత్యాధునిక కంప్యూటర్ యంత్రాల ద్వారా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిలో పొరలు, కంటిలో శుక్లాలు, చూపు మందగింపు వంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# రాజకీయం అయిపోయింది.. ఇక అభివృద్ధే మా అజెండా

- బీఆర్ఎస్ కౌన్సిలర్లు బురద జల్లుడు రాజకీయాలు మాని అభివృద్ధికి సలహాలు ఇవ్వాలి
- ప్రతిపక్ష వార్డుల్లోనూ ప్రాధాన్యతతో పనులు సమాచారం ఇవ్వకుండా ఏ పని చేయడం లేదు
- ఎన్నికలు ముగిశాయి ఇక ప్రజా సమస్యలపై కలిసి పని చేద్దాం: కల్లూరు పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్



**కల్లూరు, ఆగస్టు 30: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలో ఎన్నికల ముగిసి దాదాపు 5 నెలలు దాటిందని ఇకనైనా బీఆర్ఎస్ కౌన్సిలర్లు రాజకీయ విమర్శలకు స్వస్తి పలికి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కల్లూరు పుర చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ కోరారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని అభివృద్ధి పనులను ప్రతిపక్ష కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా చేపడుతున్నారంటూ పదేపదే చేస్తున్న ఆరోపణలు అవాస్తమని చైర్మన్ కొట్టి పారేశారు. పుర చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన రోజునే ఎన్నికలు ముగిశాయని ఇక రాజకీయాలకు తావు లేదని కల్లూరు అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశామని మోహన్ నాయక్ తెలిపారు. ప్రజల ఆమోదంతో గెలిచిన ప్రతి కౌన్సిలర్ కు వారి వార్డులో సముచిత ప్రాధాన్యత ఉంటుందని అప్పుడే చెప్పామని అదే విధంగా ప్రస్తుతం కూడా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లోనూ ప్రజలకు అత్యధిక ప్రయోజనం చేకూరేల అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు ఎక్కడ ప్రతిపక్ష కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ ను ప్రక్కన పెట్టి పనులు చేయడం లేదని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తాను గతంలో బాధ్యత కలిగిన సర్పంచిగా పనిచేసే ప్రస్తుతం పుర చైర్మన్ బాధ్యతలు స్వీకరించానని స్థానిక పరిపాలన పై తనకు పూర్తి అవగాహన ఉందని మోహన్ నాయక్ అన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూస్తూ విమర్శలు చేయడం బురద జల్లుడు రాజకీయాలకు పాల్పడటం మానుకోవాలని హితవు పలికారు. కల్లూరు అభివృద్ధి కోరుకునే వారైతే రాజకీయాల పక్కన పెట్టి నిర్మాణాత్మక సలహాలు ఇవ్వండి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి అవసరమైతే ఎమ్మెల్యేను కల్లూరు బిడ్డగా ఉన్న రాష్ట్ర మంత్రిని కలిసి మీ వినతులు అందించండి. ప్రజలకు మేలు జరిగే ఏ సూచనలనైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని చైర్మన్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరిగే దాదాపు 5 నెలలు గడిచిందని ప్రస్తుత మరో ఎన్నికలు ఏమీ లేవనే విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు గుర్తించాలని సూచించారు. ఎన్నికల వాతావరణాన్ని కొనసాగిస్తూ రాజకీయ విమర్శలకు దిగడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. ఇకనైనా రాజకీయాలను పక్కన పెట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతిపక్ష కౌన్సిలర్లు సహకరించాలని ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించాలని మోహన్ నాయక్ కోరారు రాజకీయం కాదు అభివృద్ధి మా పదం అని స్పష్టం చేశారు.

## పల్లెలను సత్కరించిన జర్నలిస్టులు

- ఫోర్త్ ఎస్టేట్ సహకారంతో ముందుకెళ్తా: ప్రదీప్ ఎస్సై



**వేంసూరు ఆగస్టు 30 ప్రజాజ్యోతి** వేంసూరు మండల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా సత్తుపల్లి పట్టణం నుండి బదిలీపై విధులలో చేరిన పల్లెల ప్రదీప్ ను తెలుగుగళం తెలుగు జాతీయ దినపత్రిక, ఈ 69 కేబుల్ టీవీ, ల నియోజకవర్గ రిపోర్టర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్, ఉద్యమకెరటం తెలుగు పత్రిక నియోజకవర్గ రిపోర్టర్ పెండెం దుర్గాప్రసాద్ లు శనివారం రాత్రి స్థానిక రక్షక భటుల ఠాణా లో కలసి శాలువా కప్పి సాధారంగా స్వాగతిస్తూ ఘనంగా సత్కరించారు. మండలంలో పరిస్థితులపై జర్నలిస్టులు కాసేపు పల్లెలతో ముచ్చటించారు. అనంతరం పల్లెల మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన రాజ్యాంగ అమలులో నాల్గో స్తంభంగా ఉన్న (ఫోర్త్ ఎస్టేట్) జర్నలిస్టుల సహకారంతో మండలంలో శాంతిభద్రతలు నెలకొల్పే దానికి, అవినీతి అక్రమాలు అరికట్టడానికి, నేరాలు ఘోరాలు జరగకుండా ఉండేదానికి ముందుకెళ్తానని, త్వరలోనే మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులతో పాటు సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం, రజక వృత్తిదారుల సంఘం మండల కార్యదర్శి రాయల చెన్నారావు ఉన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్‌రావు

- సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలానికి అందించాలి

**కారేపల్లి, ఆగస్టు 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం బిక్యతండా గ్రామంలో ఆదివారం నిర్వహించిన తీజ్ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్ రావు పాల్గొన్నారు. గ్రామస్తులు, గిరిజన సంప్రదాయాల మధ్య జరిగిన తీజ్ వేడుకల్లో పాల్గొని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ల మండలంలోని రైతులకు అందితే వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సింగరేణి మండలానికి ప్రాజెక్టు నీళ్లు అందించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. అవసరమైతే భవిష్యత్తులో రైతులు, ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు మాన్‌సింగ్, అప్పాయిగూడెం మాజీ సర్పంచ్ అజ్మీర అరుణ, నాయకులు ఇస్లావత్ సురేష్, గుగులోతు మోహన్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సత్యానందం కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందజేసిన భాగం సేవా ఫౌండేషన్

**బోనకల్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు మందా సత్యానందం కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్నారై భాగం రాకేష్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించగా, ఆయన మిత్రుడు రవికుమార్ రూ.2 వేల ఆర్థిక విరాళాన్ని అందించారు. ఆదివారం ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ, రవికుమార్ లు సత్యానందం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా సత్యానందం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.12 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ.. సత్యానందం కుటుంబానికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. సత్యానందం పిల్లల చదువులకు తమవంతు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు, సేవాభావంలో భాగం సేవా ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. పాత్రికేయులు బానోతు శ్రీను, దేగల వేలాద్రి, సత్యానందం కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ సిద్ధమే పరమావధిగా ప్రజా జ్యోతి కుమారుని పుట్టినరోజు వేడుకలు

- ముఖ్య అతిథులుగా డాక్టర్ గోపగాని సురేందర్, అడ్వకేట్ శృతి కుటుంబ సభ్యులు
- ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా బ్యూరో కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఘనంగా మొక్కల నాటు కార్యక్రమం







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజా జ్యోతి దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకుని ఖమ్మం అర్బన్ పార్క్ వెలుగుమట్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించా రు.సాధారణంగా పుట్టినరోజు వేడుకలను విలాసవంతంగా జరుపుకునే ఈ రోజుల్లో, పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచేలా ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం పట్ల పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విలేకరులు హర్షం వ్యక్తం చేశారు.

**ముఖ్య అతిథులు ప్రశంసలు,శుభాకాంక్షలు....**

ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు మొక్కలు నాటి, బ్యూరో కుమారుని కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పాత్ర:ప్రజా జ్యోతి జిల్లా బ్యూరోగా పత్రికా రంగంలో తన వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, సమాజ హితం కోసం నిరంతరం మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు.

**సమాజానికి ఆదర్శం:** వ్యక్తిగత, కుటుంబ వేడుకలను పర్యావరణ పరిరక్షణతో జోడించి, కుమారుడి పుట్టిన రోజున మొక్కలు నాటడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.

**హృదయపూర్వక అభినందనలు:**

సామాజిక స్పృహతో ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బ్యూరో కుటుంబానికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

**పర్యావరణ పరిరక్షణ – మొక్కల ప్రాముఖ్యత**

కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను,నేటి సమాజంలో పర్యావరణ సమతుల్యత అవసరాన్ని వివరించారు.కాలుష్య నివారణ, రోజురోజుకూ పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి మొక్కలు నాటడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు.

**ఆక్సిజన్ నిధి:** నేడు నాటే ప్రతీ ఒక్క మొక్క రాబోయే తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును (ఆక్సిజన్) అందించే నిధిగా మారుతుందని తెలిపారు. మొక్కల వేళ్లు భూమిని గట్టిగా పట్టి ఉంచడం వల్ల వర్షాలు,వరదలు వచ్చినప్పుడు భూసారం కొట్టుకుపోకుండా రక్షణ లభిస్తుందని వివరించారు.

**ప్రజల్లో స్పందన – ప్రతి ఇంట్లో శుభకార్యానికి ఒక మొక్క**

ఈ సందర్భంగా ప్రజా జ్యోతి పత్రిక జిల్లా బ్యూరో మాట్లాడుత మా కుమారుని పుట్టినరోజు సందర్భంగా తన సందేశాన్ని ఇస్తూ, ప్రతి ఒక్కరి మనసులో పర్యావరణం పట్ల బాధ్యత ఉండాలని ఆకాంక్షించారు.

**విలేకరులకు ఆదర్శం:** ప్రజా జ్యోతి పత్రికలో పనిచేసే ప్రతి ఒక్క విలేకరులు తమ ఇంట్లో జరిగే ప్రతి శుభ కార్యంలోనూ మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రజల ప్రేమ,అభిమానాలు, సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మంచి పనులు చేసినప్పుడే ప్రజల నుంచి అపారమైన స్పందన, ప్రేమ మరియు ఆప్యాయతలు లభిస్తాయని తెలిపారు.ప్రతి శుభకార్యానికి ఒక మొక్క ప్రతి ఒక్కరి ఇంట్లో పుట్టినరోజులు,పెళ్లిళ్లు లేదా ఇతర శుభకార్యాలు జరుగుతుంటాయని, ఆ సమయంలో కనీసం ఒక మొక్క నాటాలనే ఆలోచన ప్రతి ఒక్కరి మనసులో రావలసిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.

**కార్యక్రమ సందేశం...**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని గుర్తుచేశారు. ప్రజా జ్యోతి పత్రిక బ్యూరో చూపిన ఈ బాటలోనే అందరూ నడవాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి హరిత విప్లవంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో పత్రిక విలేకరులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రీత్ హాస్పిటల్ ఎండి డాక్టర్ గోపగాని సురేందర్ శృతి,టచ్ స్టూడియో రాకేష్ రెడ్డి, సమీర్, పాగా యోనా, మేకల రవి, పద్మ, ఆసియా, హైమ అహాత్, ఉపేందర్, యాదగిరి, కృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సమాజానికి ఆధ్యాత్మిక గురువు సేవలాల్

- బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ
- బోనకల్ గిరిజన కాలనీలో సేవాలాల్ మహారాజ్ జాతర పండుగ వేడుకలు



**బోనకల్, ఆగస్టు 30 (ప్రజా ప్రతిభ) :**బంజారా సమాజ ఆధ్యాత్మిక గురువైన సంతు సేవాలాల్ మహారాజ్ జాతర పండుగను మండల కేంద్రంలో గిరిజన కాలనీలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు పొందారు. అనంతరం సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించారు. బోనకల్ గ్రామస్తులందరూ సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని సేవాలాల్ మహారాజుకు ప్రత్యేక పూజలు చేసి కోరారు. ఈ సందర్భంగాసర్పంచ్ జ్యోతి – కొండ దంపతులు మాట్లాడుతూ.. సంతు సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, బంజారాల అభ్యున్నతికి సేవలాల్ మహారాజ్ ఎనలేని కృషి చేశారని ,ఆయన చూపిన సత్యనిష్ఠ, సేవాభావం ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి, సామాజిక ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు.ఈ వేడుకలు భక్తిశ్రద్ధలమధ్య సంతోషంగా, శాంతియుత వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో తండా నాయకుడు భూక్య నరేష్, పూజారి గుగులోతు స్వామి, గిరిజన కాలనీ పెద్దలు గుగులోతు రమేష్, గుగులోతు నాగేశ్వరరావు, జరపల శివకృష్ణ, బోడ అంజి, ఆంగోతు సైదా, భూక్య రమేష్, బాదావత్ విష్ణు, బానోతు సాయి తరుణ్, బోడ గోపి, నునావత్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంప్రదాయాలను ప్రభుత్వాలు కొనసాగించాలి

- భీక్య తండలో ఘనంగా తీజ్ వేడుకలు
- అజ్మీర వీరన్న



**కారేపల్లి, ఆగస్టు 30, ప్రజా జ్యోతి:** గిరిజన సంప్రదాయాలను గ్రామాల్లో ప్రభుత్వాలు కొనసాగించాలని గిరిజన నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న తెలిపారు. ఆదివారం సింగరేణి మండల పరిధిలోని భీక్య తండ గ్రామంలో ఘనంగా తీజ్ వేడుకలు నిర్వహించారు .చివరి రోజు గ్రామంలో అంగరంగ వైభవంగా తీజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గిరిజన సంప్రదాయాలను గ్రామాలలో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఎక్కువ శాతం గిరిజన ఓట్లతో గెలుస్తున్న పాలకులు గిరిజన పట్ల వివక్ష చూపిస్తున్నారని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు గ్రామంలో గిరిజన యువతులు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ



**బోనకల్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):** బోనకల్ గ్రామంలో గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి శ్రావణమాసం ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, పుష్పమాలలు, నూతన వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమాల్లో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రావణమాసంలో గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, గ్రామ ప్రజల ఐక్యత, శాంతి, సౌభాగ్యాలు మరింత వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం ఇన్స్పెక్టర్ మోహన్ బాబు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు ఒక గుర్తు లియని పురుషుడు మృతదేహం లభ్యమైందని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మెహన్ బాబు తెలి పారు. ఆదివారం సమాచారం అందుకున్న పోలీసులు నగరం లోని బర్మా షెల్ రోడ్ లో గల సంఘటనా స్థలానికి చేరుకుని సుమారు 60 సంవత్సరాల వయస్సు గల మృతుడు నీలం రంగు షర్టు,లుంగీ ధరించిన మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన,గుర్తించగలిగిన ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన పోన్ నెంబర్లు .

ఖమ్మం మూడవ పట్టణ పిఎస్ నెంబర్ ;– 8712659116

ఇన్స్ పెక్టర్ ఖమ్మం మూడవ పట్టణ నెంబర్ :–8712659115

# ఘనంగా జీళ్ళచెరువు గ్రామంలో ఎస్సీ కాలనీలో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల జాతర వేడుకలు







**పాలేరు ఆర్.సీ ఆగస్టు 30 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు మేజర్ గ్రామపంచాయతీలో ఆదివారం ఎస్సీ కాలనీ గ్రామ ప్రజలు శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ముత్యాలమ్మకు పసుపు కుంకుమ చీర శారలతో ఘనంగా బోనమెత్తి భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిచి రైతాంగ సమస్త ప్రజానీకం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎటువంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా గ్రామాన్ని చల్లగా చూడాలని మొక్కులు చెల్లించి గ్రామదేవతలను ముత్యాలమును వేడుకున్నారు.ఈ కార్యక్రమం గ్రామ పెద్ద మాదిగ గోపీ రాములు, చిన్న మాదిగ కత్తి శ్యామ్, కొండా శ్రీనివాసరావు, కొండా వెంకన్న పొట్టపింజార భిక్షం, కొండా ఉపేందర్. గోపి సింహాద్రి కత్తి వెంకన్న పెంటర్, గోపి నాగేశ్వర రావు, గోపి రమేష్,గోపి శ్రీను కినేరా,వీరబాబు,గుద్దటి భిష్మా, పొట్టపింజార, పుల్లయ్య, గోపి మల్లేషం,జీళ్ళచెరువు గ్రామ ప్రజలు మహిళలు, యువకులు, ఘనంగా ముత్యాలమ్మ జాతర బోనాల వేడుకలలో పాల్గొన్నారు,

## ముత్యాలమ్మ ఆలయ మార్గానికి వెలుగుల బాట



**కల్లూరు ఆగస్టు 30 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం పేరువంచ గ్రామంలోని ముత్యాల అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంభాలు లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు రైతులు భక్తులు ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం లభించింది. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద సహకారంతో సర్పంచ్ కీసర నిర్మల మోహన రెడ్డి చొరవతో పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఆలయానికి పొలాలకు వెళ్లే సమయంలో రాత్రి వేళల్లో వెలుతురు లేక రైతులు భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి విద్యుత్ పోల్స్ లైట్లు ఏర్పాటు చేయించారు. దీంతో రాత్రి వేళల్లో రాకపోకలకు సౌకర్యం కలగడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచి చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే. రాజు, ఉప సర్పంచ్ పరిమి కృష్ణవేణి భరత్, వార్డు సభ్యులు కొండపల్లి మురళి, కొనకళ్ళ తిరుపతిరావు, కోట ఉపేంద్ర, బడుగు వెంకటేశ్వరరావు, గోపాలరావు, మంచాల మాధవ రావు, పగడాల నరేష్, కొండపల్లి వంశీ, షేక్ సైదులు, బట్టు రామకృష్ణ, మెంతుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడిని సన్మానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు మునగాల వెంకటరత్నం ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం సత్కరించారు. ఇటీవల హైదరాబాదులోని రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సేవలందిస్తూ దేశ సమగ్రతను జాతీయ సమైక్యతను కాంక్షిస్తున్నందున జాతీయ సమైక్యత అవార్డుతో పాటు ప్రశాంశపత్రం పొందిన గ్రహీత ప్రముఖ జానపద సీనియర్ కళాకారులు పిట్టలదొర, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు మునగాల వెంకటరత్నం ను చింతకాని లో రాష్ట్ర డిప్యూటీ సీఎం శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, చింతకాని గ్రామ సర్పంచ్ కిలారుమనోహర్ బాబు,తదితరులు వున్నారు.

# తలసేమియా వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత





- **తలసేమియా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక**
- **సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ.విజయ్ బాబు, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్**



**ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి)ఆగస్టు 30 :** తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా పనిచేయాలని, బాధిత చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఈ.విజయ్ బాబు మాట్లాడుతూ.. కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అని కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాని అందించడమే మనందరి ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.

**పిల్లల ఆరోగ్యంతో పాటు ఉన్నత భవిష్యత్తు ముఖ్యం :**
సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతంగా పిల్లల సంక్షేమం కోసం సేవలు అందించడం విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు.

**పిల్లలతో ముఖాముఖి..**
కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియా చిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ ఐ కామరాజు మాట్లాడుతూ... తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందిండం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణ మూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, ఆర్ .కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబుల్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.